www.aksharadarbar.com
గురువారం 06, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :105 | పేజీలు : 03 | వెల : 05

బాబుకు సీఎం రేవంత్ ఫోన్

శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సీఎం

03

బ్యాన్ బిజినెస్

అమల్లో నిషేధం ఆగని బిజినెస్

- అధిక లాభాలు టార్గెట్ గా ఇల్లీగల్ రూట్స్ సెలెక్ట్
- చట్ట వ్యతిరేక వ్యాపారాలతో సర్కారుకు సవాల్
- అడ్డూ అదుపు లేకుండా నిషేధిత గుట్కా పాన్, మసాలా దందా
- ఓరుగల్లులో రోజుకు రూ.కోటి మాల్ దిగుమతి
- సిండికేట్ గా ఆ నలుగురు గుట్కా డాన్లు
- చూసి చూడనట్లుగా కొందరు అధికారుల తీరు

కొందరు వ్యాపారులు అధిక లాభాలను గడించటమే టార్గెట్ గా అక్రమ మార్గాలను ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల మందులు, గుట్కా, పాన్ మసాలా వంటి బిజినెస్ తో సర్కార్ కు సవాల్ విసురుతున్నారు. అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు తమ స్వప్రయోజనాల కోసం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇటీవల వరంగల్ జిల్లాలో ఖిలావరంగల్ మండలం రామకృష్ణాపురం గ్రామంలోని ఓ పెస్టిసైడ్ డీలర్ ఇంటి ఆవరణ, సంగెం మండలం గాంధీనగర్ గ్రామంలోని మరో వ్యాపారి ఇంటి వద్ద ప్రభుత్వ నిషేధిత గడ్డి మందు నిల్వలను పోలీసులు స్వాధీన పరుచుకున్న విషయం తెలిసిందే. దీంతో నిషేధిత గడ్డి మందును కొందరు వ్యాపారులు అక్రమంగా రైతులకు విక్రయిస్తున్నా వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనేది తాజా పరిణామాలతో బహిర్గతమైంది. విత్తనాల అమ్మకాలపై ప్రభుత్వం స్పెషల్ టీములను రంగంలోకి దించటంతో ఇది వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం ప్రభుత్వం నిషేధం విధించిన గుట్కా, పాన్ మసాలా రవాణా, అమ్మకాలపై ఇక్కడ చర్చ తెరపైకి వచ్చింది. నిషేధం అమల్లోకి వచ్చినప్పటికీ మార్కెట్ లో గుట్కా, పాన్ మసాలా రవాణా, అమ్మకాలు దర్జాగా సాగుతుండటం ఓరుగల్లులో హాట్ టాపిక్ గా మారింది.

– అక్షర దర్బార్, నిఘా విభాగం

02

కొనసాగుతున్న ఎమ్మెల్సీ కౌంటింగ్

- మూడు రౌండ్ల ఓట్ల లెక్కింపులో తీన్మార్ ముందంజ
- రెండో ప్రాధాన్యత కౌంటింగ్ లో తేలనున్న విజేత

వరంగల్ -ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతుంది. మొదటి ప్రియారిటీ ఓట్లలో మూడు రౌండ్ల లెక్కింపు పూర్తయింది. అయితే శుక్రవారం మధ్యాహ్నం విజేత ఎవరనేది తేలే అవకాశం ఉంది. వరంగల్ -ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు బుధవారం నల్గొండలో ప్రారంభమైన విషయం తెలిసిందే. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల మద్దతుతో పోటీచేసిన అభ్యర్థుల మధ్య పోటీ ఏర్పడింది. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న ముందంజలో ఉన్నారు. మూడు రౌండ్లలో ఓట్లు లెక్కించగా తీన్మార్ మల్లన్న 18,878 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఆయనకు మొదటి రౌండులో 7670, రెండో రౌండ్ లో 7,001, మూడో రౌండ్ లో 4,208 ఓట్ల మెజారిటీ లభించింది. మొత్తం మూడు రౌండ్లలో తీన్మార్ మల్లన్నకు 1,06,234 ఓట్లు రాగా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి 87,356, బీజేపీ మద్దతుదారు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి 34,516, స్వతంత్ర అభ్యర్థి అశోక్ గౌడ్ కు 27,493 ఓట్లు లభించినట్లు అధికారులు వెల్లడించారు.

_అక్షర దర్బార్, నల్గొండ

చింతిస్తున్నాం

- ఏసు మృతిపై మావోయిస్టు పార్టీ ప్రకటన
- బూబీట్రాప్ తొక్కడం వల్ల పేలినట్లు వెల్లడి

02

బయ్యన్న గుట్టను తవ్వేస్తున్నారు..

03

మలహర్ మండలం తాడిచెర్ల గ్రామ సమీపంలో వందల ఏళ్ల చరిత్ర ఉన్న బయన్న గుట్టపై ఏఎంఆర్ కంపెనీ అక్రమంగా తవ్వకాలు చేపడుతోందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

_ అక్షర దర్బార్, మల్హార్

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

- అధిక లాభాలు టార్గెట్ గా ఇల్లీగల్ రూట్స్ సెలెక్ట్
- చట్ట వ్యతిరేక వ్యాపారాలతో సర్కారుకు సవాల్
- అడ్డూ అదుపు లేకుండా నిషేధిత గుట్కా పాన్, మసాలా దందా
- ఓరుగల్లులో రోజుకు రూ.కోటి మాల్ దిగుమతి
- సిండికేట్ గా ఆ నలుగురు గుట్కా డాన్లు
- చూసీ చూడనట్లుగా కొందరు అధికారుల తీరు

బ్యాన్ బిజినెస్

అమల్లో నిషేధం.. ఆగని వ్యాపారం

అక్షర దర్బార్, నిఘా విభాగం:

కొందరు వ్యాపారులు అధిక లాభాలను గడించటమే టార్గెట్ గా అక్రమ మార్గాలను ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల మందులు, గుట్కా, పాన్ మసాలా వంటి బిజినెస్ తో సర్కార్ కు సవాల్ విసురుతున్నారు. అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు తమ స్వప్రయోజనాల కోసం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇటీవల వరంగల్ జిల్లాలో ఖిలావరంగల్ మండలం రామకృష్ణాపురం గ్రామంలోని ఓ పెస్టిసైడ్ డీలర్ ఇంటి ఆవరణ, సంగెం మండలం గాంధీనగర్ గ్రామంలోని మరో వ్యాపారి ఇంటి వద్ద ప్రభుత్వ నిషేధిత గడ్డి మందు నిలువలను పోలీసులు స్వాధీన పరుచుకున్న విషయం తెలిసిందే. దీంతో నిషేధిత గడ్డి మందును కొందరు వ్యాపారులు అక్రమంగా రైతులకు విక్రయిస్తున్నా వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనేది తాజా పరిణామాలతో బహిర్గతమైంది. విత్తనాల అమ్మకాలపై ప్రభుత్వం స్పెషల్ టీములను రంగంలోకి దించటంతో ఇది వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం ప్రభుత్వం నిషేధం విధించిన గుట్కా, పాన్ మసాలా రవాణా, అమ్మకాలపై ఇక్కడ చర్చ తెరపైకి వచ్చింది. నిషేధం అమల్లోకి వచ్చినప్పటికీ మార్కెట్ లో గుట్కా, పాన్ మసాలా రవాణా, అమ్మకాలు దర్జాగా సాగుతుండటం ఓరుగల్లులో హాట్ టాపిక్ గా మారింది. గుట్కా వ్యాపారంలో పోటీపడుతున్న కొందరు డాన్ లు అక్రమార్జనే లక్ష్యంగా నిషేధిత గుట్కా, పాన్ మసాలా నిల్వలను పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకొని అమ్మకం దారులకు సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా వరంగల్ లో గుట్కా డాన్ లుగా పిలువబడుతున్న కొందరు వ్యాపారులు ఇక్కడ రోజుకు సుమారు రూ.కోటి విలువచేసే గుట్కా పాన్ మసాలా నిలువలను దిగుమతి చేసుకుంటున్నట్లు సమాచారం. వీటిని అక్రమంగా తమ గోదాముల్లో నిల్వ చేస్తూ తమకు టచ్ లో ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన గుట్కా, పాన్ మసాలా అమ్మకం దారులకు సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. కళ్లెం వేయాల్సిన సంబంధిత అధికారులు ఈ గుట్కా డాన్ లకు తమ వంతు సహకారం అందిస్తున్నట్లు టాక్. అంతేకాదు పోలీస్ శాఖలోని కొందరు అధికారులు కూడా గుట్కా డాన్ లకు హెల్ప్ చేస్తున్నారని ప్రచారంలో ఉంది.

ఏడాది నిషేధం

ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషనర్ పొగాకు, నికోటినులను కలిగి ఉన్న గుట్కా, మసాలా తయారీ, నిలువ, పంపిణీ, రవాణా, విక్రయాలను నిషేధించినట్లు రాష్ట్ర ప్రభుత్వం గత మే నెల 24న ప్రకటించింది. 2024 మే 24 నుంచి ఏడాది పాటు తెలంగాణ రాష్ట్రంలో ఈ నిషేధం అమల్లో ఉంటుందని ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. పౌచులు, ప్యాకేజీలు, కంటైనర్లు మొదలైన వాటిలో ప్యాక్ చేయబడి ఉన్న గుట్కా, పాన్ మసాలాపై నిషేధం విధించినట్లు స్పష్టం చేసింది. దీంతో గత మే నెల 24 నుంచి నిషేధం అమల్లోకి వచ్చినప్పటికీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో గుట్కా, పాన్ మసాలా రవాణా, అమ్మకాలు, నిల్వలు ఆగలేదు. ఇన్నాళ్లు ఈ బిజినెస్ లో ఉన్న వ్యాపారులు యధాతథంగా నిషేధిత గుట్కా, పాన్ మసాలాను దర్జాగా విక్రయిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకొని రవాణా, అమ్మకాలు సాగిస్తున్నారు. నిషేధం పేరుతో రేట్లు మరింత పెంచి అధిక లాభాలు పొందుతున్నారు. వీరికి ఆయా ప్రాంతంలోని స్థానిక అధికారుల్లో కొందరు తమ వంతు హెల్ప్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఈ గుట్కా, పాన్ మసాలా రవాణా, అమ్మకాలు జోరుగా జరుగుతున్నట్లు సమాచారం.

డాన్ ల సిండికేట్

ఉమ్మడి జిల్లాకు కేంద్రంగా వరంగల్ లో గుట్కా డాన్లు కొందరు సిండికేట్ గా ఏర్పడి ఈ బ్యాన్ బిజినెస్ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. వరంగల్ లో ఆయా ప్రాంతానికి చెందిన గుట్కా డాన్ లుగా పిలువబడే వేణు, గబ్బర్ సింగ్, వంశీ, జమీల్ ఇక్కడ సిండికేట్ గా ఏర్పడి నిషేధిత గుట్కా, పాన్ మసాలా వ్యాపారం సాగిస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్, లేదా ఇతర వివిధ నగరాల నుంచి ప్రతి రోజు సుమారు రూ.కోటి విలువ చేసే గుట్కా, పాన్ మసాలా ఉత్పత్తులను దిగుమతి చేసుకొని వరంగల్ లోని తమ గోదాముల్లో ఈ డాన్ లు నిలువ చేస్తున్నట్లు తెలిసింది. ఈ నిల్వలను వాహనాల ద్వారా తమకు టచ్ లో ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆయా ప్రాంతానికి చెందిన అమ్మకందారులకు ఫషషహసరఫరా చేస్తున్నట్లు సమాచారం. నిషేధం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఈ గుట్కా పాన్ మసాలా ఉత్పత్తులపై ధరలు పెరిగాయే గాని అమ్మకాలు తగ్గలేదని తెలుస్తుంది. నిషేధం అమల్లోకి వచ్చిన తర్వాత గత మే 26న హైదరాబాదు శంషాబాద్ లో ఒక వ్యక్తి అక్రమంగా నిలువ చేసిన మిరాజ్, పానుబహార్, స్వాగత్, మహా బాబా, ఆర్ ఆర్, బాబా, సాగర్ తో పాటు వివిధ రకాల నిషేధిత ఉత్పత్తులను పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. వీటిని నిల్వ చేసిన వ్యాపారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. నిషేధిత గుట్కా, పాన్ మసాలా ఉత్పత్తుల నిల్వలు, సరఫరా, అమ్మకాలు జోరుగా సాగుతున్న వరంగల్ లో మాత్రం అడ్డుకోవడానికి అధికారులు చర్యలు చేపట్టకపోవడం ప్రస్తుతం చర్చనీయమైంది.

కొనసాగుతున్న ఎమ్మెల్సీ కౌంటింగ్

- మూడు రౌండ్ల ఓట్ల లెక్కింపులో తీన్మార్ ముందంజ
- రెండో ప్రాధాన్యత కౌంటింగ్ లో తేలనున్న విజేత

కౌంటింగ్ చేపడుతున్న సిబ్బంది

అక్షర దర్బార్, నల్గొండ: వరంగల్ – ఖమ్మం –నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతుంది. మొదటి ప్రియారిటీ ఓట్లలో మూడు రౌండ్ల లెక్కింపు పూర్తయింది. అయితే శుక్రవారం మధ్యాహ్నం విజేత ఎవరనేది తేలే అవకాశం ఉంది. వరంగల్ –ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు బుధవారం నల్గొండలో ప్రారంభమైన విషయం తెలిసిందే. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల మద్దతుతో పోటీచేసిన అభ్యర్థుల మధ్య పోటీ ఏర్పడింది. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న ముందంజలో ఉన్నారు. మూడు రౌండ్లలో ఓట్లు లెక్కించగా తీన్మార్ మల్లన్న 18,878 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఆయనకు మొదటి రౌండులో 7670, రెండో రౌండ్ లో 7,001, మూడో రౌండ్ లో 4,208 ఓట్ల మెజారిటీ లభించింది. మొత్తం మూడు రౌండ్లలో తీన్మార్ మల్లన్నకు 1,06,234 ఓట్లు రాగా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి 87,356, బీజేపీ మద్దతుదారు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి 34,516, స్వతంత్ర అభ్యర్థి అశోక్ గౌడ్ కు 27,493 ఓట్లు లభించినట్లు అధికారులు వెల్లడించారు. అయితే మొదటి ప్రాధాన్యత ఓట్లలో గెలుపు కోటాకు అభ్యర్థులు దూరంగా ఉన్నందున రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో విజేత ఎవరనేది తేలే అవకాశం ఉంది. ఫలితంగా శుక్రవారం మధ్యాహ్నం వరకు వేచి చూడాల్సిందే.

పెట్రోల్ పోసుకుని యువకుడి ఆత్మహత్యాయత్నం

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : తనను సెక్యూరిటీ గార్డు ఉద్యోగంలోకి తీసుకోవడం లేదని ఆవేదన చెంది పెట్రోల్ పోసుకొని యువకుడు ఆత్మహత్యకు యత్నించిన ఘటన గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి వద్ద చోటు చేసుకుంది. కాశింపల్లి గ్రామానికి చెందిన మోకిడి సంపత్ నాలుగేళ్లు వంద పడకల ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేశాడు. ఈ క్రమంలో పదోతరగతి చదవలేదన్న కారణంతో తనను ఉద్యోగం నుంచి తొలగించారని ఆరోపించారు. అనంతరం స్వీపర్ గా పని చేయాలని సదరు ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టర్ ఆదేశాల మేరకు ఏడాదిన్నర పాటు స్వీపర్ గా పనిచేశానని తెలిపారు. ఈ క్రమంలో పదోతరగతి పాస్ అయ్యాయని, తిరిగి సెక్యూరిటీ గార్డు ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరగా అధికారులు, ఏజెన్సీ పట్టించుకోకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ సంపత్ గురువారం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు.

చింతిస్తున్నాం

- ఏసు మృతిపై మావోయిస్టు పార్టీ ప్రకటన
- బూబీట్రాప్ తొక్కడం వల్లే పేలినట్లు వెల్లడి

అక్షర దర్బార్, ములుగు: ఈ నెల 3న వాజేడు మండలంలోని కొంగాల అడవుల్లో కర్రెగుట్టపై వేట కోసం వెళ్లి బూబీట్రాప్ ని తొక్కడం వల్ల అది పేలడంతో జగన్నాథపురం గ్రామానికి చెందిన ఇల్లెందుల ఏసు మృతి చెందగా, ఆయన కొడుకు స్వల్పంగా గాయపడినట్లు మావోయిస్టు పార్టీ వాజేడు– వెంకటాపురం ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరుతో గురువారం ఒక ప్రకటన విడుదలైంది. ఈ ఘటనపై మేము చింతిస్తున్నామని, చనిపోయిన ఇల్లందుల ఏసు కుటుంబానికి మా పార్టీ తరపున సానుభూతి తెలియపరుస్తున్నట్లు శాంత పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో మా దళాల సమాచారం కోసం పోలీసులు కొంతమందిని స్వల్ప ఆర్థిక ప్రయోజనాలతో ప్రలోభ పెట్టి ఇన్ ఫార్మర్లుగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. వేటగాళ్ల వేషంలో ఇన్ ఫార్మర్లకు సెల్ ఫోన్లు ఇచ్చి అడవుల్లోకి పంపుతున్నారని, వీరిచ్చే సమాచారం ఆధారంగా తెలంగాణ, ఛత్తీస్ గఢ్ పోలీసులు కలిసి నిరంతరం కూంబింగ్ లు చేపడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మా ఆత్మ రక్షణ కోసం ప్రజలు నిత్యం పనులు చేసుకునే స్థలాల్లో కాకుండా ప్రజలు తిరగని ఎత్తయిన కొండలపై అనేక ట్రాప్ లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ విషయం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు అడవుల్లోకి రాకూడదని తెలియజేశామని, దాంతో ప్రజలు ఎవరు అడవుల్లోకి వెళ్లడం లేదని వివరించారు. అయితే ఇల్లందుల ఏసును పోలీసులే మా సమాచారం కోసం పంపారని, ఈ ఘటనకు పోలీసులే బాధ్యత వహించాలని తెలిపారు.

ఏ పార్టీకి ఎన్ని మంత్రి పదవులు?

- ఎవరికి ఏ శాఖ?

- ఢిల్లీ లో బీజేపీ నేతల కసరత్తు

అక్షర దర్బార్,ఢిల్లీ: కేంద్రంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్న వేళ బీజేపీ అగ్రనేతలు ఢిల్లీలో గురువారం సమావేశమయ్యారు. మంత్రివర్గ కూర్పు, కూటమి పక్షాలతో సమన్వయంపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఆర్ఎస్ఎస్, పార్టీ అగ్రనేతలు చర్చించారు. ముచ్చటగా మూడోసారి భారత ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం చేసేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఇక మోడీ కేబినెట్ మంత్రులు ఎవరనే అంశంపైనే ఇప్పుడు ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలోనే కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటు, మిత్రపక్షాలకు మంత్రివర్గంలో వాటాపై కసరత్తు జరుగుతోంది.

ఈ సమావేశంలో అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, బీఎల్ సంతోష్, సురేష్ సోని, అరు ణ్‌కుమార్, దత్తాత్రేయ హొసబెళె తదితరులు పాల్గొ న్నారు. ఇక కొత్తగా ఎన్నికైన ఎన్డీఏ ఎంపీలంతా శు క్రవారం పార్లమెంట్ సెంట్రల్ హాల్లో సమావేశం కానున్నారు. ఈ భేటీలోనే నరేంద్ర మోడీని తమ నాయకుడిగా అధికారికంగా ఎన్నుకునే అవకాశముంది. అలాగే బీజేపీ పార్లమెంటరీ సమావేశం కూడా శుక్రవారమే జరగనుంది. ఎన్డీఏ కూటమిలో టీడీపీ, జేడీయూ పార్టీలకు కేబినెట్లో ప్రాధాన్యం లభించే అవకాశాలున్నట్లు సమాచారం. కేబినెట్లో టీడీపీ 5, జేడీయూ 2, జేడీఎ స్ ఒకమంత్రి పదవులను డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా టీడీపీకి లోకసభ స్పీకర్, ఆర్థిక మంత్రిత్వ శాఖపై దృష్టి పెట్టినట్లు, జేడీయూ రైల్వే మంత్రిత్వ శాఖ, జేడీఎస్ వ్యవసాయ శాఖను డిమాండ్ చేసినట్లు వార్తలు వచ్చాయి.

చంద్రబాబుకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు

అక్షర దర్బార్, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మరోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న చంద్రబాబు నాయుడుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబుకు అభినందనలు తెలిపిన రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. విభజన చట్టానికి సంబంధించిన పెండింగ్ అంశాలను సహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకునేందుకు సహకరించాలని చంద్రబాబును సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఏపీలో తెలుగుదేశం విజయంపై సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం మీడియా సమావేశంలో కూడా స్పందించారు. టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తే తమ పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఏపీలో ఘనవిజయం సాధించిన మహా కూటమికి ఆయన అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్తో ఉన్న సమస్యలను సామరస్యంగానే పరిష్కరించుకుంటామని రేవంత్రెడ్డి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, అభ్యున్నతి కోసం ఎవరితోనైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

కొత్త చట్టాలపై అవగాహన ఉండాలి

- సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: జులై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాలపై ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ పోలీస్ అధికారులు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన కల్పించడంలో భాగంగా విడతల వారిగా ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో భాగంగా స్థానిక ములుగు రోడ్ లోని ఎల్. బి కళాశాల ప్రాంగణంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. వరంగల్, హనుమకొండ డివిజన్లకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో డీసీపీ మాట్లాడుతూ జూలై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా జూలై 1వ తేది నుండి కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాల గురించి ప్రతి ఒక్క అధికారి, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇందులో

మాట్లాడుతున్న సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ

భాగంగా జిల్లా పోలీసులందరికీ విడతలవారీగా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్యా అధినియం–2023 చట్టాలపై పై పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలం అని, కొత్త చట్టాలపై అవగాహణ రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యం అవుతుందని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ లు నందిరామ్ నాయక్, దేవేందర్ రెడ్డి, ఇన్ స్పెక్టర్లు గోపి, శివకుమార్, మల్లయ్య, సంజీవ్, సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి తో పాటు ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మోడీని కలిసిన పవన్ కళ్యాణ్

అక్షర దర్బార్, ఢిల్లీ : ఏపీ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఘన విజయం సాధించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గురువారం తన కుటుంబ సభ్యులతో ఢిల్లీలో ఎన్డీఏ పక్ష నేత, ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్న మోడీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీలో 21 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లో గెలుపొందినందుకు పవన్ కళ్యాణ్ కు ప్రధాన మోడీ కంగ్రాట్స్ తెలిపారు.

పీఎం మోడీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పీకే

దశాబ్ది డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కేంద్ర బ్యాంక్ నోడల్ అధికారి స్రవంతి

అక్షర దర్బార్, దుగ్గొండి : తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కేంద్ర బ్యాంక్ నోడల్ అధికారి స్రవంతి కోరారు. గురువారం మండలంలోని మహమ్మదాపురం, నాచినపల్లి పీఏసీఎస్ కార్యాలయాల వద్ద జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ లో తెలంగాణ దశాబ్ది డిపాజిట్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. బ్యాంకులో డిపాజిట్ చేసిన డబ్బులకు అధిక వడ్డీ రేటుతో కాల పరిమితిని బట్టి బ్యాంకు ఖాతాదారుడికి చెల్లించబడతాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఈవో రమేష్, గోవర్ధన్, స్వామి, సంజీవరెడ్డి, అనిల్, రాజు, సురేందర్, ప్రకాష్, సాంబయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు..

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నోడల్ అధికారిణి

మాట్లాడుతున్న ఇంఛార్జీ హెచ్ఎం గోపాల్

చదువే మానవుడి జీవిత చరిత్రకు మలుపు

జవహర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంఛార్జీ హెచ్ఎం గోపాల్

అక్షర దర్బార్, మేడ్చల్ /కాప్రా/ జవహర్ నగర్ : చదువే మానవుడి జీవిత చరిత్రకు మలుపులాంటిదని, బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని జవహర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంఛార్జీ హెచ్ఎం గోపాల్ పిలుపునిచ్చారు. గురువారం జవహర్ నగర్ కార్పొరేషన్ లో జవహర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలాజీనగర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు సకల వసతులు కల్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బయన్నగుట్టపై అక్రమ తవ్వకాలు

అక్షర దర్బార్, మల్హర్ : మలహర్ మండలం తాడిచెర్ల గ్రామ సమీపంలో వందల ఏళ్ల చరిత్ర ఉన్న బయన్న గుట్టపై ఏఎంఆర్ కంపెనీ అక్రమంగా తవ్వకాలు చేపడుతోందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. గుట్టపై గతంలోనే సదరు కంపెనీ అక్రమంగా తవ్వకాలు చేపట్టగా గ్రామస్తులు అప్పటి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో తవ్వకాలను నిలిపివేశారు. ఈ క్రమంలో ఇటీవల కంపెనీ నిర్వాహకులు బయన్న గుట్టపై బాంబులు పెట్టి బ్లాస్టింగ్ చేసి గ్రానైట్ ను అక్రమంగా తరలిస్తున్నారు. అధికారులు స్పందించి బయ్యన్న గుట్టపై అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు.

పొక్లెయినర్ తో తోలిచేస్తున్న వైనం

నేడు అన్నారం, మేడిగడ్డకు మంత్రి ఉత్తమ్

అక్షర దర్బార్, మహాదేవపూర్ : నేడు మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్, అన్నారం సరస్వతి బ్యారేజీలను రాష్ట్ర ఇరిగేషన్ శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించనున్నారు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ ఏడో బ్లాకులో నిర్వహిస్తున్న మరమ్మతు పనులను, అన్నారం సరస్వతి బ్యారేజ్ లో లీకేజ్ పనులను పరిశీలించనున్నారు. హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా ఉదయం 11.40 గంటలకు బయల్దేరి సుందిళ్ల ప్రాజెక్టుకు చేరుకొనున్నారు. అక్కడి ప్రాజెక్టును సందర్శించి 1గంటకు బయలుదేరి అన్నారం సరస్వతి బ్యారేజ్ కి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 2 రెండు గంటలకు మేడిగడ్డ ప్రాజెక్టుకు చేరుకొని మరమ్మత్ పనులను పరశీలించనున్నారు.

అర్ధరాత్రి రైల్లో దోపిడీ

అక్షర దర్బార్, జనగామ: జనగామ జిల్లా చిల్పూర్ మండలంలో ని నష్కల్– పెండ్యాల మధ్యలో బుధవారం అర్ధరాత్రి భారీ రైలు దోపిడీ జరిగింది. రైలు రన్నింగ్‌లో ఉండగా ట్రాక్ పక్కనే నిల్చున్న సుమారు 20 మంది దొంగల ముఠా ప్రయాణికుల మెడల్లోంచి బంగారు ఆభరణాలను లాక్కుని పరారయ్యారు. నాగర్సోల్ నుంచి నర్సాపూర్ వెళ్తున్న ఎక్స్ ప్రెస్ లో జరిగిన ఈ ఘటనలో పదుల సంఖ్యలో బాధితులున్నట్లుగా తెలుస్తోంది. భారీ మొత్తంలో బంగారాన్ని దోపిడీ చేసినట్లుగా తెలుస్తోంది. బుధవారం అర్ధరాత్రి జరిగిన ఈ సంఘటన సమాచారాన్ని అందుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీమ్‌శర్మ, కాజీపేట రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు. రన్నింగ్ ట్రైన్‌లో ఉన్న ప్రయాణికుల మెడల్లోంచి బంగారు ఆభరణాలు దోపిడీ చేసింది వాస్తవమేనని ఏసీపీ నిర్ధారించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు ఆయన చెప్పారు.